

## వైయస్సార్ కార్యకర్తకు జగన్ భరోసా

### క్యాన్సర్ బాధితుడికి రూ.4 లక్షల ఆర్థిక సాయం

భద్రాచలం, సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న కార్యకర్త కుటుంబానికి ఆ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి అండగా నిలిచారు. భద్రాచలం సమీపం లోని పురుషోత్తపట్టణంకు చెందిన దామెర్ల రేవతి వైఎస్ఆర్ పార్టీ ఏర్పాటు నుండి ఆ పార్టీ లో పనిచేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గా దామెర్ల రేవతి ఉన్నారు. రేవతి భర్త దామెర్ల రామారావు గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్నారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతున్నారు. శస్త్రచికిత్స, రేడియేషన్, కీమోథెరపీకి సుమారు రూ.8 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించిన నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులను రేవతి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. ఆమె స్పందించి విషయాన్ని తమ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు. పార్టీ కోసం రేవతి చేసిన సేవలను గుర్తించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.4 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నాగులపల్లి ధనలక్ష్మి ఎటపాక మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రేవతి నివాసానికి వెళ్లి రామారావును పరామర్శించారు. అనంతరం రూ.4 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు (బుజ్జి), గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాకా కామేశ్వరి, యువజన విభాగం మండల అధ్యక్షుడు తోట శశికుమార్, ముత్తిబోయిన రాము, ఎంపీటీసీలు బోరం అంజలి, కమల, సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బుద్ధ ఆదినారాయణ, కాకాని సురేష్, మర్మం శంకర్, అన్నెం జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## అండర్-19 స్టేట్ ప్రాబబుల్స్‌లో గురు విద్వాన్ సత్తా !

### వరుసగా 70, 101 పరుగులతో అదరగొట్టిన యువ క్రికెటర్




భద్రాచలం, సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ): భద్రాచలం చేతన క్రికెట్ అకాడమీకి చెందిన యువ క్రికెటర్ గురు విద్వాన్ హైదరాబాద్ లో జరుగుతున్న అండర్-19 స్టేట్ ప్రాబబుల్స్ లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. వరుస మ్యాచ్‌లలో బ్యాట్‌తో సత్తా చాటుతూ రాష్ట్ర స్థాయి జట్టులో తన స్థానాన్ని మరింత బలపరుచుకుంటున్నాడు. నిన్న జరిగిన మ్యాచ్‌లో గురువిద్వాన్ 70 పరుగులు సాధించగా, నేడు జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 101 పరుగులు చేసి శతకం నమోదు చేశాడు. వరుసగా అత్యుత్తమ ప్రదర్శన చేయడంతో సెలెక్టర్లకు తన ప్రతిభను చాటుతూ జట్టులో ఎంపిక కు గట్టి పోటీ ఇస్తున్నాడు. గతంలో కూడా గురువిద్వాన్ అండర్-14 నేషనల్, అండర్-16 నేషనల్ పోటీల్లో రెండుసార్లు పాల్గొని అద్భుత ప్రదర్శన కనబరిచాడు. తన ప్రతిభకు గుర్తింపుగా ఇంపాక్ట్ ప్లేయర్ అవార్డు కూడా అందుకున్నాడు. గురువిద్వాన్ చిన్ననాటి నుంచే భద్రాచలం చేతన క్రికెట్ అకాడమీ కోచ్ చరణ్ తేజ వద్ద క్రమశిక్షణతో కూడిన క్రికెట్ శిక్షణ పొందుతున్నాడు. కోచ్ చరణ్ తేజ అందించిన చక్కటి తర్ఫీదు, నిరంతర ప్రోత్సాహంతో గురువిద్వాన్ అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి చేరుకున్నాడు. గురువిద్వాన్ భవిష్యత్తులో జాతీయ జట్టుకు ఎంపికై, టీమిండియా తరఫున భారత క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. అతని ప్రతిభకు మరింత పదును పెట్టుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భద్రాచలం పేరు జాతీయ స్థాయిలో నిలబెట్టాలని క్రీడాభిమానులు కోరుకుంటున్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### బిజెపి వేములపల్లి మండల శాఖ

వేములపల్లి సెప్టెంబర్ 1(వాయిస్ టుడే ): నల్గొండ బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకుల దాడికి నిరసనగా నల్గొండ కు మండల బీజేపీ నాయకులు బయలుదేరుతున్నారన్న ముందస్తు సమాచారంతో మండల నాయకులను పోలీస్ లు తెల్లవారుజామున అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై యువజన కాంగ్రెస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యాలయం ముందు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటి పై తల్లి పై మేనమామపై దాడులు చేసిన కాంగ్రెస్ గుండాలపై కఠిన చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో హోం మంత్రి లేకపోవడంతో శాంతి భద్రతలు అదుపులో లేవని మహిళలపై హత్యలు అత్యాచారాలు, భూ కబ్జాలు, ప్రతిపక్ష నాయకులపై పార్టీ కార్యాలయం పై దాడులు జరుగుతున్నాయని, జిల్లాలోని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు పై ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం ఓ పనికిమాలిన చర్య అని ప్రజా సమస్యలు పరిష్కరించడానికి చేతకాని అధికార పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యం పై దాడి చేయడమేనని అని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు జవ్వాజీ సత్యనారాయణ యాదవ్, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి పందిరి భాగ్యమ్మ,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్లేదు లవయ్య, మండల ఉపాధ్యక్షులు పెదమాం ప్రసాద్, మండల నాయకులు నిమ్మనగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేఖర్, కంకణాల కుమార్, ఈట మహేష్, శివ గణేష్ తదితరులు ఉన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పట్టికలు ఏర్పాటు చేయాలి

**- విద్యార్థుల భవిష్యత్తుపై యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**- 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్**



హుజూర్ నగర్: సెప్టెంబర్,01 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశంలో 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను స్పష్టంగా ప్రదర్శించేలా ఫీజు పట్టికలు ఏర్పాటు చేయాలని ఎంఈఓ సైదా నాయక్ ని కోరడం జరిగింది ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులపై ఫీజుల భారం పడకుండా పాఠశాల యాజమాన్యాలు సానుకూలంగా వ్యవహరించాలనీ కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల మధ్య స్నేహభావం, పరస్పర అవగాహన పెంపొందించేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం లోపించడం, విద్యార్థులపై తగిన శ్రద్ధ లేకపోవడం వల్ల పిల్లల మధ్య గొడవలు, క్రమశిక్షణ సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు" అని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాల విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, స్నేహభావం, సామాజిక బాధ్యతలను నేర్పించాలని సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల ప్రవర్తన, అలవాట్లు, చదువుపై ఆసక్తి వంటి అంశాలను ఉపాధ్యాయులు నిరంతరం గమనించాలని కోరారు. విద్యార్థుల్లో మార్పులను గుర్తించినప్పుడు తల్లిదండ్రులకు సమాచారం అందించి, వారితో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అలాగే పాఠశాలల పరిసర ప్రాంతాల్లో అనుమతిలేని కార్యకలాపాలు, అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా యాజమాన్యాలు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు హానికరమైన మత్తు పదార్థాలు వంటి వాటి ప్రభావం పాఠశాల పరిసరాల్లోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

పేద విద్యార్థులకు ప్రతి పాఠశాలలో 25 శాతం ఉచిత విద్యా సదుపాయం, అడ్మిషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని కృష్ణ గౌడ్ పేర్కొన్నారు. పాఠశాలల ఫీజుల విషయంలో పేద కుటుంబాల పట్ల యాజమాన్యాలు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కోరారు. విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, భవిష్యత్తు కోసం ప్రతి పాఠశాలను అధికారులు క్రమం తప్పకుండా సందర్శించి, విద్యార్థులు ఎలా చదువుతున్నారు, వారి ప్రవర్తన ఎలా ఉంది, ఎలాంటి అలవాట్లకు గురవుతున్నారు, తల్లిదండ్రులు పిల్లలపై ఎంత శ్రద్ధ చూపిస్తున్నారు అనే అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులపై వేధింపులు, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలను అరికట్టేందుకు పాఠశాల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించేందుకు అవకాశం కల్పించిన మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కి, పాలకవర్గ సభ్యులకు మరియు ఎంఈఓ సైదా నాయక్ కి కౌన్సిలర్ కృష్ణ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## సుల్తానాబాద్ అభివృద్ధే లక్ష్యంగా నిరంతర కృషి

### - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-01 (వాయిస్ టుడే) : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని శివాలయం నుండి హనుమాన్ ఆలయం వరకు నిర్మించిన సిసి రోడ్డు పనులను హనుమాన్ టెంపుల్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డును, రజక నగర్ లోని ఇంటర్నల్ రోడ్లను మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, హనుమాన్ టెంపుల్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ఉన్న రోడ్డును నలభై ఫీట్లగా విస్తరించి బీటీ రోడ్డును నిర్మించినట్టు తెలిపారు. రజక నగర్ లోని ఇంటర్నల్ రోడ్లను ఈ ప్రాంతంలో నివాసం ఉన్న వారి కోరిక మేరకు పద్నాలుగు ఫీట్లు విస్తరించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. మజీద్ నుండి గట్టపల్లి రోడ్డు వరకు నిర్మాణ దశలో ఉన్న రోడ్డు పనులు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో అమృత్ పథకం కింద చేపట్టిన మంచినీటి పథకం పనులు వేగవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, కౌన్సిలర్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..




## క్రీడా ప్రతిభను చాటండి.. విజయ శిఖరాలను అధిరోహించండి

### - మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్-01 (వాయిస్ టుడే ): విద్యార్థినీ, విద్యార్థులు క్రీడల్లో సత్తా చాటి తమ లక్ష్యాలను చేరుకోవాలని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇచ్చి అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మంగళవారం సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలను బిరుదు రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతోపాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. బాలికల విభాగంలో పోటీలు మంగళవారం బాలికల విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సురేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్, ప్రిన్సిపాల్ మాటేటి కృష్ణప్రియ సంజీవ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, తిరుపతి, పేట కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ఖేల్ ఇండియా కోచ్ గెల్లు మధుకర్, వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, శ్రీవాణి, సంధ్య, వెంకటలక్ష్మి, అంజలి,బొల్లి సత్యనారాయణ, శివ, సతీష్, జ్యోతి, ఇక్బాల్, సంపత్, రాజేష్, సునీత, అజ్జు, రాకేష్, రాజు, అజయ్,తోపాటు వివిధ పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అమృత్ పైప్‌లైన్ పగిలి నీటి సరఫరాకు అంతరాయం

### - మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్




సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్-01 (వాయిస్ టుడే) : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని అమృత్ పథకం కింద కొనసాగుతున్న పైప్‌లైన్ పనుల కారణంగా సుల్తానాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఒకరోజు అంతరాయం ఏర్పడనుంది. అమృత్ పైప్‌లైన్ వేసే పనులు చేపడుతున్న క్రమంలో ఇప్పటికే ఉన్న తాగునీటి సరఫరా పైప్‌లైన్ దెబ్బతిని పగిలిపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పురపాలక అధికారులు తెలిపారు. పైప్‌లైన్ దెబ్బతినడంతో పూసాల రోడ్డు, జవహర్ నగర్, స్వప్న కాలనీ, గాంధీ నగర్ ప్రాంతాల్లో నేడు మంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు ముందస్తుగా అవసరమైన నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. పైప్‌లైన్ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి చింతిస్తున్నామని, పరిస్థితిని అర్థం చేసుకుని అధికారులకు సహకరించాలని కోరారు.

## ఉమ్మడి కృష్ణా జిల్లా ఫెన్సింగ్ క్రీడాకారుల ఎంపికలు

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని చైల్డ్ (ఖ-10), మినీ (ఖ-12) ఫెన్సింగ్ క్రీడాకారుల నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 3వ తేదీ సాయంత్ర 4 గంటలనుండి కంచికచర్ల లోని ఏకత్వా అంతర్జాతీయ పాఠశాలలో ఉమ్మడి కృష్ణా జిల్లా ఫెన్సింగ్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నామని జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి నాగం సతీష్ బాబు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన బాలబాలికలు సెప్టెంబర్ 6వతేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలు పాల్గొంటారని వారు తెలిపారు. మినీ (అండర్ -12) కు 01జనవరి 2015 నుండి పుట్టినవారు, చైల్డ్ (అండర్-10 )కు 01జనవరి 2017 నుండి జన్మించిన ఫెన్సింగ్ క్రీడాకారులు అర్హులని అన్నారు. ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు వారి పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి గుర్తింపు పత్రం, ఆధార్ కార్డు, 2పాస్పోర్ట్ సైజ్ ఫోటోల తోపాటు హాజరు కావలెనని అన్నారు. మరిన్ని వివరాలకు జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి నాగం సతీష్ బాబు ని ఈ నెంబర్ 9553528888 , 9014241428 లలో సంప్రదించాలని తెలిపారు.



## మహా ధర్నాకు బయలుదేరిన నిర్మల్ పి ఆర్ టి యు ఉపాధ్యాయులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)సెప్టెంబర్ 01: సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని 51% పి ట్రీట్మెంట్లో పి ఆర్ సి ప్రకటించాలని 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధాన విధానం అమలు చేయాలని పెండింగ్ బకాయిల చెల్లింపులకు ప్రతినెల 2000 కోట్లు విడుదల చేయాలని ఉపాధ్యాయలకు ఉపాధ్యాయులు ఫ్యామిలీ కేర్ లీవ్ మంజూరు చేయాలని పలు డిమాండ్లతో పి ఆర్ టి యు టి ఎస్ సంఘ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద మహా ధర్నాకు నిర్మల్ జిల్లా అధ్యక్షులు వి.బి రమణారావు ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది కార్యకర్తలు ప్రత్యేక బస్సులలో మంగళవారం బయలుదేరారు తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

## సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాలి

**ఈనెల 4న నిర్వహించేభారీ ర్యాలీని జయప్రదం చేయాలి**

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి: యల్క సోమయ్య గౌడ్.**



హుజూర్ నగర్: సెప్టెంబర్ 01 (వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 4న సూర్యాపేట పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ జిల్లా కార్మికులకు పిలుపునిచ్చారు. హుజూర్నగర్ పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపడం వల్ల రవాణా, వాణిజ్య, పారిశ్రామిక, ఉపాధి రంగాలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌పై స్పష్టత ఇవ్వాలని, సూర్యాపేట జిల్లాను ప్రాజెక్టులో భాగస్వామ్యం చేయాలని, జిల్లాకు స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**